# జీవన రేఖలు

పట్టెం సత్యనారాయణ


అది సంధ్యాసమయం. చీకటికీ వెలుతురికి మధ్య ఒక విచిత్ర కాంతి. జూబ్లీహిల్స్‌లో ఎత్తైన ప్రదేశంలో కట్టిన ఒక అధునాతన భవనం. చల్లటి ఫ్రూట్‌జ్యూస్ తాగుతూ ఈజీ ఛైర్లో బాల్కనీలో కూర్చున్నాను, ప్రకృతిని పరిశీలిస్తూ. కింద లాన్‌ని తడుపుతూ మొక్కలకి నీళ్ళు పడుతున్నాడు మాలి. కమ్మటి మట్టివాసన గాలిలో తేలుతూ వస్తోంది. నా పక్కనే ఛైర్లో కూర్చుంటూ అంది మా శ్రీమతి ''ఈ సారీ శివయ్య పత్తాలేడు చూశారా''.

''ఈ సీజన్‌లో కూడా వర్షాలు సరిగా కురవలేదు కదా, అసలేమాత్రం పంట చేతికొచ్చిందో'' అన్నాను.

''శివయ్య మీద మీ వుదారత నాకు తెలియందేమీ కాదు కానీ, నేనొక్కటాలోచించాను. ఏదో ఒకరేటుకి ఆ పొలాన్ని అమ్మేసి బ్యాంకులో వేసుకుంటే కవులు డబ్బులకన్నా ఎక్కువగా ప్రతినెలా ఇంత డబ్బు వస్తుంది. మనం ఇక్కడ కూర్చుని కవులు పైసలు న్యాయంగా మనకి తెచ్చివ్వమంటే ఎవరిస్తారు చెప్పండి, అయినా ముందే అది నక్సల్స్ ఏరియా, ఎప్పుడు ఎర్ర జెండాలు పాతుతారో మనకేం తెలుస్తుంది. ఇప్పుడెలాగూ మీకు కోర్టు శెలవులు గదా! వెళ్ళి సెటిల్ చేసి రండి.

''భారతీ! మనకిప్పుడేం తక్కువనీ? ఆ కవులు డబ్బులు రాకపోతే మనకి గడవదా! అది మా తాతముత్తాతల వూరు. మనం అక్కడికి వెళ్ళకున్నా స్వగ్రామంలో మనకింత పొలం వుందన్న ఫీలింగ్ ఎంతో తృప్తినిస్తుంది తెలుసా!''

''కొంచెం ఆలోచించండి మనమే ఆవూరు వెళ్ళనప్పుడు మన పిల్లలు వెళతారా అక్కడికి. ఈ సెంటిమెంట్స్‌తో వుత్తపుణ్యానికి ఆ పొలం అన్యాక్రాంతమైపోతుంది, ప్లీజ్ వెళ్ళి కనుక్కుని రండి!'' అంది భారతి.



సిటీలో డబ్బులో పుట్టి డబ్బులో పెరిగిన భారతి లాంటి వారికి ఎలా తెలుస్తుంది మట్టిమీది మమకారం. ఎప్పుడో పెళ్ళిలో ఒకసారి, మళ్ళీ పదేళ్ళ క్రితం మా నాన్నగారు పోయినప్పుడొకసారి మా స్వగ్రామానికొచ్చిన భారతికి మా వూరితో ఏం అనుబంధం వుందని ప్రేమ వుంటుంది. ఏమైనా ఈ సాకుతోనైనా ఒకసారి మా వూరు చూసిరావాలన్న కోరిక ఈవిధంగా తీరుతున్నందుకు నాకు సంతోషంగా వుంది. భారతి ఒక చిన్న బ్రీఫ్‌కేస్‌లో రెండు జతల దుస్తులు సర్ది నా చేతికిస్తూ అంది ''డ్రైవర్‌కి చెప్పారా! మీ ప్రోగ్రాం''

''లేదు నేను ట్రైన్‌లో వెళుతున్నాను''

భారతి నావేపు చూసి నవ్వుతూ అంది ''ఇంత వయసొచ్చినా మీకు రైలు పిచ్చి వదల్లేదు చిన్న పిల్లల్లాగా, టైం వేస్టు కదూ!''

''ఇప్పుడంత అర్జంటు పనులేవీ లేవుకదా! తొందరగా వచ్చేస్తాను'' అన్నాను.

నిజామాబాద్ – మన్మాడ్ లైన్లో వుంది మా చిన్నవూరు. అన్నీ వ్యవసాయ కుటుంబాలే మా వూర్లో. మా తాత, ముత్తాతల కాలం నుంచీ శివయ్య కుటుంబం వారే మాకు పాలేర్లు. నేను, శివయ్య మావూళ్ళోనే మిడిల్ స్కూల్ వరకు చదువుకున్నాం. ఆ తరవాత శివయ్య స్కూల్ మానేశాడు. నేను నిజామాబాద్‌లో హైస్కూలు చదువు, డిగ్రీ పూర్తి చేశాను. తరువాత హైదరాబాద్ వెళ్ళి 'లా' చదివాను. అక్కయ్యని కూడా అక్కడే పెళ్ళి చేసి హైదరాబాద్‌కు పంపించారు. నాన్నకి దూరపు బంధువైన మా మామగారు పేరుమోసిన లాయర్. ఆయన దగ్గర నన్ను జూనియర్‌గా జాయిన్ చేశారు. పనిలో నా శ్రద్ధ, చురుకుదనం చూసి తన ఒక్కగానొక్క కూతుర్ని నాకిచ్చి పెళ్ళి చేశారు. న్యాయవాద వృత్తిలో అనుభవంతో తను తెలుసుకున్న కిటుకులన్నీ నాకు నేర్పారు. మామని మించిన అల్లుడనిపించుకున్నాను. డబ్బు, కీర్తి బాగా సంపాదించాను.

స్టేషన్‌లో రైలాగింది. నా బ్రీఫ్‌కేస్ తీసుకుని స్టేషన్ బయటికి నడిచాను. అతి చిన్నవూరు కావడంతో ఇరవై, ముప్పైమంది కన్నా ఎక్కువ ప్యాసింజర్లు దిగలేదు. దాదాపు అందరూ మూటా, ముల్లే ఎత్తుకుని నడుచుకుంటూ వెళ్ళిపోతున్నారు. రెండు మూడు టాంగా వాళ్ళూ, ఒక సెవెన్ సీటర్ ఆటోవాడు నావైపు ఆశగా చూస్తున్నారు. నడచి వెళితే ఇక్కడ్నుంచి మా వూరు మూడు కిలోమీటర్లు. ఎన్నో ఏళ్ళుగా నడకంటే ఏమిటో మరచిపోయాను. కారు నా జీవితంలో అంతర్భాగమైపోయింది. చీకటి పడడానికి ఇంకా చాలా సమయం వుంది. రోడ్డుమీద అలా ఒంటరిగా నడుచుకుంటూ వెళుతుంటే పంజరం విడచిన స్వేచ్ఛా విహంగంలా వుంది మనసు.

''ఎక్కడికి బోవాలె పటేలా!'' నన్నందుకోడానికి గబగబా అడుగేస్తూ నావైపు వస్తున్నాడు ఒక వృద్ధుడు. ఇందాక నాతోబాటే రైలు దిగినట్టున్నాడు. ఒక చేతిలో కర్ర, ఇంకో చేతిలో యూరియా ఎరువు సంచి, గుడ్డతో కుట్టిన చేతిసంచీ. పోలికలు జ్ఞాపకం తెచ్చుకుని ఆయన సాలెపంతులు రామయ్యగా గుర్తించాను. చటుక్కున వంగి ఆయన కాళ్లకి దండం పెట్టాను.

''అయ్యయ్యో! ఇదేంది బిడ్డా! అసలు నువ్వెవరు!'' గాభరాపడుతూ అన్నాడు పంతులు.

''నేను మాస్టర్‌సాబ్! నరసింహారావు పటేల్ కొడుకుని, కృష్ణారావుని''.

''ఎవరూ కృష్ణారావు పటేలా! శానారోజులైంది నిన్నుజూసి, గుర్తుబట్టలేదు. ఏమనుకోకు బిడ్డా! ఇదేంది కాలినడకన, ఈ రోడ్డుమీద'' నొచ్చుకుంటూ అడిగాడు.

''వూర్కే, మనూరు చూసిపోదాం అని వొచ్చిన''

''చూసెటాన్కి ఇక్కడేముంది బిడ్డా! మన పొలం కవులుకి చేస్తున్న శివయ్య దగ్గరికొచ్చుంటే!'' అన్నాడు సంచీని చేయి మార్చుకుంటూ.

''మీకు టాంగా మాట్లాడనా, అంతదూరం ఎట్ల నడుస్తరు?''

''ఒద్దు బిడ్డా! నీతోటి మాట్లాడుకుంట నడుస్త, నాకిది అలవాటే''

మావూళ్లో సాలెపంతులు రామయ్య అంటే నా చిన్నప్పుడొక ప్రముఖ వ్యక్తి. వృత్తిపరంగా చేనేత పని. నోములకీ, వ్రతాలకి కొత్త పంచెలు, చీరలు నేసి తెచ్చిచ్చేవాడు. తెలుగుభాష, రామాయణం, భారతాలు బాగా నేర్చినవాడు. సాయంత్రాలు వూర్కనే పిల్లలందరికీ తెలుగు నేర్పించేవాడు. వత్తులూ, దీర్ఘాలు, ఉచ్చారణ అదీ చక్కగా నేర్పించేవాడు. నాలో ఈనాటికీ తెలుగుభాషా పరిజ్ఞానం ఇంకా మిగిలి వుందంటే చిన్నతనంలో రామయ్య పెట్టిన భిక్షే.

''పిల్లలూ, భారతమ్మ అందరూ బాగున్నారు బిడ్డా?''

''మేమంతా బాగున్నం గని నీ సంగతి చెప్పు''

''చెప్పేటందుకేముంది, ఇగో ఇట్లున్న. వుంటే వూరుగాదు పోతే పాడుగాదు, ముసల్ది నేను

ఎండిపోయిన వరిగట్లు, రాకాసి తలల్లా అక్కడక్కడా సర్కారు తుమ్మపొదలు. వినీలాకాశంలో తెల్లని కొంగలు గుంపులు, గుంపులుగా ఎగిరిపోతున్నాయి. కొండల వెనకాల సూర్యుడు పూర్తిగా అస్తమించినా ఎర్రటి కాంతి వింతగా కనిపిస్తోంది. దూరాన జెర్రిపోతులా మెల్లిగా కదిలిపోతున్న రైలు. సిటీలో జీవిస్తున్న వారు ఇంతటి మనోహర దృశ్యాలు కనీసం వూహించలేరు కూడా.

కండ్లల్ల పానాలు బెట్టుకుని బతుకుతున్నం, చేనేత పనెప్పుడో బందైంది. కొడుకులిద్దరు – ఒకడు హైదరాబాదుల ఏదో ఫ్యాక్టరీల పనిజేస్తున్నడు, ఇంకొకడేమొ నిజామాబాదుల ఎలిమెంటరీ స్కూలు టీచరు. ఇగ బిడ్డ అత్తగారింట్ల వున్నది. ఏదో మామూలు బతుకులు. ఇంటి కిరాయిలు కట్టుకుంట సిటీల బతకాలంటే మాటలా! వాల్ల బతుకులే భారంగ నడుస్తున్నయి. ఇక ముసలోల్లం మేమెక్కడ వాల్లమీద పోయి పడుదుము. ఏదో ఇక్కడనే ఇద్దరం బాధపడుతుకుంట వున్నము''.

రామయ్య పంతులు మొహానికి పట్టిన చెమటను పైపంచెతో తుడుచుకున్నాడు. ఇద్దరం మెల్లిగా నడుస్తున్నాము. పూర్తిగా ఎండ తగ్గిపోయి కొద్దిగా చల్లగాలి వీస్తోంది. నాగళ్ళతోబాటు ఎద్దులని తోలుకుని పోయే రైతులు ఎదురౌతున్నారు. మేకలు కాసే పిల్లలు మందలతో హుషారుగా వూరివైపు వెళుతున్నారు. ఆవులు, గేదెలు దుమ్ము రేపుకుంటూ, మెడలో గంటలు మోగిస్తూ ఇంటికేసి వడివడిగా నడుస్తున్నాయి. వాటిని తప్పించుకుంటూ చెరువు కట్టపైకొచ్చాము. అక్కడ్నుంచీ వూరు సరిగ్గా కిలోమీటరుంది. విశాలమైన చెరువు, నీళ్ళులేక ఎడారిగా కనిపిస్తోంది. మా చిన్నప్పుడు చెరువు అన్ని కాలాల్లో నీటితో కళకళలాడేది. నీళ్ళలో ఈతలు కొట్టి తామరపూలు కోసి శివాలయానికి తీసుకెళ్ళేవాళ్ళం. ఈతకి వెళ్ళినప్పుడల్లా నాన్నతో తిట్లు తప్పేవి కావు. కారణం తామరతూండ్లల్లో కాళ్ళు చిక్కుకుని ఈతకొట్టలేక చచ్చిపోతారని పెద్దవాళ్ళ భయం. బతకమ్మ పండగ రోజు ఆడవాళ్ళ హడావిడి ఒకరకంగా వుంటే నేను మా స్నేహితులతో కలిసి చెలకలన్నీ తిరిగి బతకమ్మకి కావలసిన గునుగు పువ్వు, తంగేడు పువ్వు సేకరించి అమ్మకీ అక్కయ్యకీ తెచ్చిచ్చేవాడని. అవి చూసి 'ఇన్ని పూలు ఎక్కడ్నించి తెచ్చినవురా!' అనేవారు మెచ్చుకోలుగా. అవన్నీ గత మధురస్మృతులు, ఇప్పుడు జీవితం ఎంత యాంత్రికంగా మారిపోయింది.

చెరువులోంచి ఇసక లోడుతో పాత లారీ ఒకటి దుమ్ము రేపుకుంటూ మా ముందునుంచి వెళ్ళిపోయింది. చెరువులో కొద్దిగా వున్న బురద నీళ్ళలో వుతికి ఆరేసిన బట్టలని చాకళ్ళు మడత పెట్టుకుంటున్నారు. కట్టకి ఇవతల వైపు దృశ్యం, పచ్చదనం మచ్చుకైనా లేదు. ఎండిపోయిన వరిగట్లు, రాకాసి తలల్లా అక్కడక్కడా సర్కారు తుమ్మపొదలు. వినీలాకాశంలో తెల్లని కొంగలు గుంపులు, గుంపులుగా ఎగిరిపోతున్నాయి. కొండల వెనకాల సూర్యుడు పూర్తిగా అస్తమించినా ఎర్రటి కాంతి వింతగా కనిపిస్తోంది. దూరాన జెర్రిపోతులా మెల్లిగా కదిలిపోతున్న రైలు. సిటీలో జీవిస్తున్న వారు ఇంతటి మనోహర దృశ్యాలు కనీసం వూహించలేరు కూడా.

దాదాపు కట్ట దాటుతుండగా అడిగాను ''మాస్టర్ సాబ్! మీకు కొంచెం పొలం వున్నట్టు నాకు గుర్తు''.

దీర్ఘంగా నిట్టూర్చాడు రామయ్య పంతులు. ''వున్నది, పేరుకు పొలం, అగో ఆ కాలవ ఆఖర్న నాలుగెకరాలుంది కానీ ఏం ఫాయిదా! ఈ చెరువు పూరాగ ఎప్పుడు నిండాలె, నా చేను ఎప్పుడు పండాలె, మా కడుపులు ఎప్పుడు నిండాలె. చెరువులకి నీళ్లొచ్చే వాగుమీద ఎక్కడ్నో పెద్ద కట్ట గట్టిండ్రంట. చెరువుకి నీళ్లొచ్చుడే తక్కువైపోయింది. శక్తి వున్నోళ్ళు బోరుబావులేసుకుంటున్నారు. అవిగూడ పాతాళంలోకి పోతున్నాయ్. ఇక నాతోటేమైతది. అట్లనే పొలం పాడుబెట్టిన. కరెంటు గూడ రోజంతకి నాలుగు గంటలొస్తె గొప్ప. ఇక ఈ వూర్లె ఎట్ల బతుకుతం బిడ్డ! ఈ నడుమ పూరాగ తిండిగింజలకి గూడ కష్టమైపోయింది. అందుకే చిన్నోని దగ్గరికి పోయొస్తున్న. వాడుమాత్రం ఏం జేస్తడు. రెండు రోజులుంచుకుని, రైలు టిక్కెట్టు కొనిచ్చి, రెండు వందలు చేతుల బెట్టిండు. 'ఇంత కన్న నాచాతకాదు నాయనా!' అన్నడు. ఏం జేస్తం. ఆ రెండు వందలు తీసుకుని రైలు దిగిన. తోవల నువ్వు కలిసినవ్'' అన్నాడు కొద్దిగా ఆయాసంగా. రామయ్య పంతులు చెబుతున్న ఒక్కొక్క విషయానికి గుండె చెరువైపోతోంది.

''మరి ఈ పల్లెలు ఎట్ల బాగుపడ్తయంటరు మాస్టర్ సాబ్'' అన్నాను బాధగా.

''ఏం బాగుపడ్తయ్ బిడ్డా! పల్లెల పచ్చదనానికి

నీరు ముఖ్యం. ఆ నీళ్లమీద రాజకీయాలు నడుస్తున్నయి. ఇగ మూడో ప్రపంచయుద్ధమొస్తే నీళ్ల గురించే ఒస్తదంటగద'' అన్నాడు నిట్టూరుస్తూ.

మళ్ళీ అందుకున్నాడు. ఇటు అన్నలకి, అటు పోలిసోల్లకి భయపడి వొయిసు పోరగాల్లంత సిటీలకి పోతున్నరు. పెద్దపెద్ద భూసాములు భయంతోటి పట్నాలకి జేరుకొంట్రు. కష్టమో, నష్టమో వాల్ల పొలల్ల బీదసాదకింత కూలినాలి దొరికేది. ఇప్పుడదిగూడ లేదు'' అన్నాడు పంతులు దిగులుగా.

సంధ్య చీకట్లు పూర్తిగా అలుముకున్నాయి. వూరు అంతదూరంలో కనిపిస్తోంది. లైట్లు వెలిగాయి కానీ తక్కువ కాంతితో కొరివి దయ్యాల్లా కనిపిస్తున్నాయి ఎర్రగా. లోఓల్టేజి ప్రాబ్లెమ్.

రామాలయం వీధి దాటి, ఒక ఇంటిముందు నిలబడి వెదురు బద్దలతో చేసన గేటుని తీస్తూ అన్నాడు రామయ్య పంతులు ''రా బిడ్డా! లోపటికి రా! ఇదే మనిల్లు''.

''మళ్ళీ వస్తా మాస్టర్‌సాబ్! శివయ్య ఇంటికి పోవాలె'' అన్నాను.

''అయ్యో నీకు శివయ్య ఇల్లు గుర్తున్నదో లేదో నేనొస్త పద'' చీకట్లో నా చేతి ఆసరాతో నడుస్తున్నాడు పంతులు.

''కవులు పైసలకొచ్చినట్టున్నవ్, శివయ్య ఇంటి హాలత్ ఏం బాగలేదు బిడ్డా! జెర నిమ్మలంగ మాట్లాడు వాళ్లతోటి''.

మాస్టర్‌సాబ్ మాటలకి నా కళ్ళల్లో నీళ్ళు తిరిగినాయి. సాటి వూరివాడి మీద ఆయనకెంత ప్రేమో!

''ఇగో లక్ష్మమ్మా! మీ ఇంటికెవరొచ్చింండ్రో జూడు'' అన్నాడు ఒక ఇంటిముందాగి. ''ఇగ నేబోత బిడ్డా! చీకటి పడింది'' అన్నాడు.

''ఎవరదీ!'' చీకట్లో తడుముకుంటూ వచ్చింది శివయ్య తల్లి.

''నేను పెద్దమ్మా! కృష్ణారావుని'' అంటూ లోపలికి దారితీశాను.

గొంతు పోల్చుకుని కొద్దిసేపు నిశ్చేష్టురాలయింది వృద్ధురాలు. కొద్దిగా తేరుకుని ''ఎవరూ! కృష్ణారావు పటేలా! రా బిడ్డా! రా! ఎన్ని రోజులకి దయగలిగింది, బండిగూడ తేనట్టున్నవ్, ఇంత దూరం ఎట్లొచ్చినవ్ కొడుకా!'' అంటోంది లక్ష్మమ్మ. హఠాత్తుగా పోలీసులొచ్చి ఇంటి తలుపులు తట్టినట్టు భయపడ్తోంది.

''శివయ్య లేడా పెద్దమ్మా!'' అన్నాను లోపలికి చూస్తూ.

''ఇంకా రాలేదు బిడ్డా! ఇగో సరోజినీ కృష్ణారావు పటేలు వొచ్చిండు జూడు'' అని లోపలున్న కోడలిని కేకేసింది లక్ష్మమ్మ. పమిట కొంగు నిండా కప్పుకుంటూ వచ్చి నమస్కరించింది సరోజిని. వెంట శివయ్య కూతురనుకుంటా పదహారు పదిహేనేళ్ళుంటాయి.

ఇద్దరూ నాకేసి భయంభయంగా చూడడం గుడ్డి వెలుతురులో కూడా స్పష్టంగా కనిపిస్తోంది.

''ఇంటి దగ్గరందరూ బాగానే అన్నా!'' అడిగింది సరోజిని మంచినీళ్ళ చెంబందిస్తూ.

''ఆ! అందరూ బాగనే వున్నరు. శివయ్యా, పిల్లలు లేరా!'' అన్నాను లోపలికి చూస్తూ.

లక్ష్మమ్మ పందిరిగుంజకానుకుని భారంగా కింద కూర్చుంది. వృద్ధురాలి ముఖంమీద ముడతలు అనుభవించిన కష్టాలకీ, బాధలకీ ప్రతీకగా కనిపిస్తున్నాయి.

వనవాస సమయంలో అతిథిగా వచ్చిన కృష్ణుడ్ని చూసి తత్తరపడిన ద్రౌపదిలా వుంది సరోజిని పరిస్థితి చూస్తుంటే. లోపల తల్లీకూతుళ్ళు వంట ప్రయత్నం చేస్తున్నారు. వద్దని వారించలేకపోయాను, బయటికెళ్ళే ఓపికా లేదు. గంజైనా తాగి ఇక్కడే పడుకుంటాను అనుకున్నాను మనసులో.

లక్ష్మమ్మ చెబుతోంది. ''ఆర్నెల్లుగ శివయ్య సిమెంటు కార్ఖానాల పనిజేస్తున్నడు. ఒక్కొక్కసారి పని ఎక్కువుంటే రాత్రికి అక్కడ్నే వుండిపోతడు. రెండేండ్ల నుంచి ఈ ఇంటికి పురాగ శనిబట్టింది. వానలు సరిగ పడక ఎవసం మీద పెట్టిన పెట్టుబడులు అప్పులై కూసున్నయి. రోజుకి ఇంతమంది కడుపులు నిండాలెగద బిడ్డ. అందుకే కంపెనిల కూలికి బోతున్నడు. చేతికొచ్చిన పెద్దకొడుకు పని జేసి ఆదుకుంటడు అనుకుంటె వాడు అన్నలల్ల కలిసిపోయిండు. ఎప్పుడో ఒకసారి తండ్రి లేనప్పుడొస్తడు. కోడలు నేను కంటికి కడివెడు ఏడుస్తం. 'ఏదన్న పని చేసి అయ్యను ఆదుకోరాదు బిడ్డా' అంటే ఏమేమో జెప్తడు. 'అన్నల రాజ్యంలనే ఈ సమాజం మారతది' అంటడు. 'ముందుముందు మనకే కష్టాలు వుండవు' అంటడు. వాడేం జెప్తున్నడో నాకొక్క మాట కూడ సమజ్ కాదు బిడ్డా! ఎప్పుడన్న తండ్రికెదురుబడ్డడంటే ఇద్దరికీ పెద్ద జగడమే! ఆపూట ఇంట్ల ఎవ్వరికీ తిండి వుండదు. చిన్నోడేమొ నిజామాబాద్‌ల హాస్టల్ల వుండి పదో తరగతి సదువుతున్నడు. ఆడపిల్ల లగ్గానికెదిగి కూసున్నది'' ఎన్నో రోజులు నుండి గుండెలో లావాలా వుడుకుతున్న బాధని నాతో చెప్పుకుంటూ పోతోంది వృద్ధురాలు. లోపల కొద్దిగా కనిపిస్తున్న దృశ్యం. తల్లీకూతుళ్ళి



## మళ్లీ కలం దూస్తున్న సల్మాన్!!

కండలకొండ సల్మాన్‌ఖాన్ మళ్లీ కలం చేతబడుతున్నాడు. జీన్స్ ఎక్కడికి పోతాయంటూ గతంలో తను కథ ఇచ్చిన 'చంద్రముఖి' సినిమా అమావాస్య చంద్రుడయిందన్న విషయం చాలామందికి గుర్తుండే వుంటుంది. జీన్స్ ఎక్కడికీ పోవుగానీ కథలే అడ్డదిడ్డంగా ఎక్కడెక్కడికో పోతుంటాయి. చూసేవాళ్ల బుర్ర అంతకన్నా గింగిరాలు తిరిగి ఇంకెక్కడికో పోతుంది. అదే బాధ. 'చంద్రముఖి' సినిమా అక్షరాలా అలాంటి చిత్రహింసే. ఇప్పుడు మళ్లీ సల్లూ తన సినిమాలను జనం సరిగా ఆదరించడంలేదంటూ పాతకక్షలు తీర్చుకోజూస్తున్నాడు. తమ్ముడు సొహయిల్ ఖాన్ తీస్తున్న సినిమాకు అన్నగారే కథకుడు. ఏంటి కథ అంటే ఇంకా పక్కాగా రాలేదంటూ కన్ను గీటుతున్నాడు. చూద్దాం మన జాతకం ఎలాగుందో?

ద్దరూ కట్టెల పొయ్యిమీద జొన్న రొట్టెలు కాలుస్తున్నారు. కట్టెల వెలుగులో ఇద్దరి మొహాలు లైట్ ఫోకస్ చేసినట్టు ఎర్రగా కనిపిస్తున్నాయి.

కాస్త దమ్ము తీసుకుని మళ్ళీ చెప్పడం మొదలు పెట్టింది లక్ష్మమ్మ.

''శివయ్య దినాము నిన్ను యాది జేస్తడు బిడ్డా!''

''అమ్మా కృష్ణారావు పటేలు ఏమనుకుంటున్నడో ఏమొ! పొయినేడే కవులు పైసలు సగమే ఇచ్చొచ్చిన, ఈ యాడాది అదిగూడ లేదు'' అని బాదపడుతుంటడు.

''ఈసారి వానలు అసలే పడలేదు, సదూకున్నోడు ఆయనకి మాత్రం తెల్వదా బిడ్డా! అని సమ్‌జాయిస్త'' మనసులో మాట బయటపెట్టింది లక్ష్మమ్మ.

''కాళ్ళు చేతులు కడుక్కో అన్నా! వడ్డిస్తా'' అంది సరోజిని.

''శివయ్య రానీ'' అన్నాను వాచీకేసి చూస్తూ.

''ఇగిప్పుడు రాడు బిడ్డా! యాల్ల అయిపోయింది. పొద్దునొస్తడు'' చిన్న స్టూలు మీద ఒక కంచంలో రెండు జొన్నరొట్టెలు, అన్నం, పండు మిర్చి చెట్నీ, ఒక గిన్నెలో పప్పూ, ఒక గిన్నెలో మజ్జిగ తెచ్చిపెట్టింది సరోజిని సిగ్గుపడుతూ.

''మా గరీబోల్ల తిండి ఎట్ల తింటవోయేమొ, కొడకా!'' అంది లక్ష్మమ్మ.

''ఏం ఫర్వలేదు పెద్దమ్మా!'' అంటూ భోజనానికుపక్రమించాను.

రాత్రి బాగా పొద్దుపోయింది. ఆకాశంలో చందమామ నిశ్చలంగా వెలుగుతున్నాడు. నిద్రపట్టక నులకమంచం మీద అటూ ఇటూ దొర్లుతున్నాను. రోజూ ఏ.సి. రూములో పడక మరి. ఒక్క శివయ్య కుటుంబమే కాదు, పల్లెల్లో దుర్భర జీవితాల గురించి ఆలోచిస్తున్నాను. దూరంగా గుంజలకి కట్టేసిన రెండు బక్కచిక్కిన ఎద్దులు ఎండు పరకలు నములుతున్నాయి శబ్దం చేసుకుంటూ. ఎక్కడో బోరుబావి వేస్తున్న హోరు శబ్దం. దూరాన ఎదకొచ్చిన గేదె అరుపులు. ఆలోచనలు నన్ను స్థిమితంగా పడుకోనివ్వలేదు.

కృష్ణా, గోదావరి నదులు ప్రవహించే ఈ నేలకి ఏమిటీ దౌర్భాగ్యం. ఎప్పుడో వందేళ్ళ క్రితం ఇచ్చంపల్లి దగ్గర ఫ్రెంచి ఇంజనీర్లని పిలిపించి గోదావరి మీద ఆనకట్ట కట్టే ప్రయత్నాలు చేయించాడు నిజాం నవాబు. భయంకరమైన అడవి దోమలు కుట్టి, మలేరియాతో ఎంతోమంది ఇంజనీర్లు ప్రాణాలొదిలారు. మిగిలినవారు ప్రాణభీతితో పారిపోయారు. ఫలితంగా ప్రాజెక్టు పని ఆగిపోయింది. అది మొదలు ఇప్పటివరకు ఆనకట్ట కట్టడానికి చిత్తశుద్ధితో ఎవరూ పూనుకోలేదు. సుదీర్ఘంగా పాలించిన ప్రభుత్వమే కాదు, ఈ ప్రాంతానికే చెందిన వ్యక్తి ప్రధానమంత్రయినా పరిస్థితిలో ఏమీ మార్పు లేదు. ఆకలి, దరిద్రం, వెనకబాటుతనంలోంచే పుడతాయి ఏ ఉద్యమాలైనా. భూమి సస్యశ్యామలంగా వున్నచోట ఏ తిరుగుబాటు ఉద్యమాలు బతికి బట్టకట్టలేవు. ఆనాటి కొమురం భీము గోండు జాతి తరఫున ఉద్యమించినా, ఈనాటి నక్సల్స్ పోరాటాలైనా అన్నీ ఆకలి ఆక్రందనల్లోంచి పుట్టినవే. పారే నీటితో చేసే సేద్యానికీ, పాతాళ గంగని తోడి చేసే సేద్యానికీ ఎంతో వ్యత్యాసం వుంది. రెండు ప్రాంతాల రైతుల జీవితాల్లో ఎంతో తేడా వుంది. ధాన్యం రేటులో మాత్రం తేడా లేదు. తరతరాలుగా ఈ ప్రాంతం రైతు జీవితం చితికిపోయింది. వెనకబాటుతనం శాశ్వతమైంది. ఆనాడు నిజాం తలపెట్టిన ఇచ్చంపల్లి ప్రాజెక్టు పూర్తి అయితే ఈ ప్రాంత ప్రజల జీవనరేఖలే మారిపోయేవి. ఇప్పటికీ నీటి రాజకీయాలు తప్ప ఎవరికీ తగినంత శ్రద్ధ లేదు.

సూర్యోదయానికి సూచనగా కోళ్ళు కూస్తున్నాయి. నా మనసులో ఆలోచనలు ఒక రూపు దిద్దుకున్నాయి. 'వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేల్ తలపెట్టవోయ్' అన్న మాటలు జ్ఞాపకం వచ్చాయి. తేలికపడిన మనసుతో లేచి కాలకృత్యాలు తీర్చుకుని నులకమంచంమీద కూర్చున్నాను. పల్లెలో సందడి మొదలయింది. రెక్కలు టపటపలాడిస్తూ

సుదీర్ఘంగా పాలించిన ప్రభుత్వమే కాదు, ఈ ప్రాంతానికే చెందిన వ్యక్తి ప్రధానమంత్రయినా పరిస్థితిలో ఏమీ మార్పు లేదు. ఆకలి, దరిద్రం, వెనకబాటుతనంలోంచే పుడతాయి ఏ ఉద్యమాలైనా. భూమి సస్యశ్యామలంగా వున్నచోట ఏ తిరుగుబాటు ఉద్యమాలు బతికి బట్టకట్టలేవు.

పిల్లల కోడి గూటినుంచి బయటకొచ్చింది. కోడిపిల్లలు కిచకిచలాడుతూ తల్లిచుట్టూ తిరుగుతున్నాయి.

శివయ్య కుటుంబం మూడు తరాల నుంచి మా దగ్గర పాలేరు పని చేస్తోంది. పరిస్థితి మారకపోగా ఈనాటికి ఈ దుస్థితికి దిగజారింది. మా నాయనగారు, అక్కయ్యకీ నాకు మా భూమిని సమానంగా పంచి ఇచ్చారు. తన భాగం మా బావగారు ఎప్పుడో అమ్మి డబ్బు చేసుకున్నారు. స్వంత భూమిపై వున్న మమకారంతో ఇన్నాళ్ళూ దాన్ని నేను అమ్మలేదు. ఆ అవసరం కూడా లేదు. పుత్ర సంతానం లేని మా మామగారి యావదాస్తీ నాకు సంక్రమించింది. నేను రెండు చేతులా సంపాదిస్తూనే వున్నాను. ఈ భూమి విలువ మహా అయితే పది లక్షలు చేస్తుంది. నాకున్న ఆస్తిపాస్తుల్లో ఇదొక లెక్కలోకి రాదు.

లోపలికొస్తున్న శివయ్య మంచంమీద నన్ను చూసి అవాక్కైపోయాడు. నేనే పలకరించి పక్కన కూర్చోబెట్టుకున్నాను. భీముడిలా వుండే మనిషి పూర్తిగా చిక్కిపోయాడు. అడిగిన దానికి బిడియంగా తలొంచుకుని సమాధానాలు చెబుతున్నాడు. కళ్ళల్లో నీటిపొర.

రెండు గ్లాసుల్లో వేడి టీ తీసుకొచ్చి, నాకూ శివయ్యకీ ఇచ్చింది సరోజిని. ఏదో చెప్పబోతున్న శివయ్యని వారించి ''అమ్మ అన్నీ చెప్పింది. వస్తా పెదమ్మా! వస్తా సరోజినీ'' అని బయలుదేరబోతున్న నన్ను చూసి ఆశ్చర్యంగా చూశారు కుటుంబ సభ్యులంతా. కవులు డబ్బులకి ఎంత పంచాయతీ పెడతానో అనుకున్నారంతా. తుపాను తేలిపోయినంత సంతోషంగా వీడ్కోలు చెప్పారంతా.

''మంచిది బిడ్డా! పిల్లల్నీ, భారతమ్మనీ అడిగినానని చెప్పు'' అంది లక్ష్మమ్మ.

దారిలో రామయ్య మాస్టారు ఇంటికి వెళ్ళి ఆయన వద్దని వారిస్తున్నా రెండు వేలు ఆయనకిచ్చి కాళ్ళకి దండం పెట్టాను. ఆయన మనసారా ఆశీర్వదించాడు.

చేతిలో బ్రీఫ్‌కేస్ బలవంతంగా తీసుకుని నాకూడా నడుస్తున్నాడు శివయ్య. అపరాధిలా తలొంచుకుని ఒక్కమాట కూడా మాట్లాడకుండా అనుసరిస్తున్నాడు.

తూర్పున ఉదయిస్తున్న సూర్యుడికేసి చూస్తూ దృఢంగా అన్నాను –

''శివయ్యా! ఇక నాకు ప్రతీ ఏడాది కవులు పైసలు ఇవ్వక్కర్లేదు''.

కవులు వేరే వాళ్ళకి మారుస్తున్నానేమో అనుకుని వణికిపోయాడు శివయ్య.

''భయపడకు, ఇన్నాళ్ళూ నువ్వు స్వేదం చిందించి సేద్యం చేసిన భూమి ఇకమీదట నీదే! హైదరాబాద్ వెళ్ళినాక రిజిస్ట్రేషన్ కాగితాలు పంపిస్తాను'' అన్నాను నవ్వుతూ.

వింటున్నది కలో, నిజమో తెలియని అయోమయస్థితిలో నుండి తేరుకోవడానికి చాలా సేపయింది శివయ్యకి. కళ్ళల్లో నీళ్ళు ఉబికి వస్తున్నాయి. బ్రీఫ్‌కేస్ కిందపెట్టి నా కాళ్ళని చుట్టేశాడు.

శివయ్యని లేవనెత్తి గట్టిగా కౌగిలించుకున్నాను. ఇద్దరమూ అలా కాసేపు వుండిపోయాము. ఒక మంచిపని చేశానన్న తృప్తి, వూరితో రుణం తీరిపోయినందుకు బాధా కలిసి నా కళ్ళల్లో నీళ్లు తిరిగాయి.

ట్రైన్ కదులుతున్నప్పుడన్నాడు శివయ్య ''మీరు దేవుడు పటేలా! మీ అసుంటోళ్ళు ఇంకా వున్నరు గనకనే దునియ ఈమాత్రం నడుస్తున్నది''

హైదరాబాద్‌లో రాత్రి పడుకోబోయే ముందన్నాను నా శ్రీమతితో : ''భారతీ మన పొలం శివయ్య కొనుక్కునేట్టు ఒప్పందం అయింది''

''మరి అంత డబ్బు శివయ్యకెక్కడనుంచి వస్తుంది'' అంది నమ్మశక్యం కాకుండా.

''మూడు వాయిదాల్లో ఇస్తాడు, మిగిలింది బ్యాంక్ లోన్ తీసుకుంటున్నాడు'' ఒక వకీలుగా జవాబిచ్చాను తొణకకుండా.

తేలికపడిన మనసుతో నేను, పొలం క్యాష్ అయినందుకు భారతి ఆ రాత్రి నిశ్చింతగా నిద్రపోయాము.